# జెకర్యా

Telugu Bible Download

www.telugubible.wordpress.com

మున్నదా? ద్రాక్షచెట్లయినను అంజూరపుచెట్లయినను
దానిమ్మచెట్లయినను ఒలీవచెట్లయినను ఫలించక
పోయెను గదా. అయితే ఇది మొదలుకొని నేను
మిమ్మును ఆశీర్వదించెదను.
20 మరియు ఆ నెల యిరువది నాలుగవ దినమున
యెహోవా వాక్కు హగ్గయికి మరల ప్రత్యక్షమై సెల
21 విచ్చినదేమనగా। —యూదాదేశపు అధికారియగు
జెరుబ్బాబెలుతో ఇట్లనుము—ఆకాశమును భూమిని
22 నేను కంపింపజేయుచున్నాను.। రాజ్యముల సింహాసన
ములను నేను క్రింద పడవేతును; అన్యజనుల రాజ్య
ములకు కలిగిన బలమును నాశనము చేతును;
రథములను వాటిని ఎక్కిన వారిని క్రింద పడవేతును;
గుఱ్ఱములును రౌతులును ఒకరి ఖడ్గముచేత ఒకరు
కూలుదురు.। నా సేవకుడవును షయల్తీయేలు కుమా 23
రుడవునైన జెరుబ్బాబెలూ, నేను నిన్ను ఏర్పరచు
కొనియున్నాను గనుక ఆ దినమున నేను నిన్ను
తీసికొని ముద్ర యుంగరముగా చేతును; ఇదే సైన్య
ములకు అధిపతియగు యెహోవా వాక్కు.

# జెకర్యా

1 దర్యావేషు ఏలుబడియందు రెండవ సంవత్స
రము ఎనిమిదవ నెలలో యెహోవా వాక్కు ప్రవక్తయు
ఇద్దోకు పుట్టిన బెరక్యా కుమారుడునైన జెకర్యాకు
2 ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా। —యెహోవా మీ
3 పితరులమీద బహుగా కోపించెను.। కాబట్టి నీవు వారితో
ఇట్లనుము—సైన్యములకు అధిపతియగు యెహోవా
సెలవిచ్చునదేమనగా—మీరు నాతట్టు తిరిగినయెడల
నేను మీ తట్టు తిరుగుదునని సైన్యములకు అధిపతి
యగు యెహోవా సెలవిచ్చుచున్నాడు; ఇదే సైన్యము
4 లకు అధిపతియగు యెహోవా వాక్కు.। మీరు మీ పిత
రులవంటివారై యుండవద్దు; పూర్వికులైన ప్రవక్తలు
—సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు
నదేమనగా—మీ దుర్మార్గతను మీ దుష్క్రియలను మాని
తిరుగుడని వారికి ప్రకటించినను వారు వినకపోయిరి,
నా మాట ఆలకించక పోయిరి; ఇదే యెహోవా వాక్కు.।
5 మీ పితరు లేమైరి? ప్రవక్తలు నిత్యము బ్రదుకుదురా?।
6 అయినను నా సేవకులైన ప్రవక్తలకు నేను సెలవిచ్చిన
మాటలును కట్టడలును మీ పితరుల విషయములో
నెరవేరలేదా? నెరవేరగా వారు తిరిగి—మన ప్రవర్తనను
బట్టియు క్రియలనుబట్టియు యెహోవా మనకు
చేయదలచిన ప్రకారముగా ఆయన అంతయు మనకు
చేసియున్నాడని చెప్పుకొనిరి.
7 మరియు దర్యావేషు ఏలుబడియందు రెండవ
సంవత్సరము శెబాటు అను పదకొండవ నెల యిరువది
నాలుగవ దినమున యెహోవా వాక్కు ప్రవక్తయు
ఇద్దోకు పుట్టిన బెరక్యా కుమారుడునైన జెకర్యాకు ప్రత్య
క్షమై యీలాగు సెలవిచ్చెను.। —రాత్రి ఎఱ్ఱని గుఱ్ఱము 8
నెక్కిన మనుష్యుడొకడు నాకు కనబడెను; అతడు
లోయలోనున్న గొంజి చెట్లలో నిలువబడియుండగా
అతని వెనుక ఎఱ్ఱని గుఱ్ఱములును చుక్కలు చుక్కలు
గల గుఱ్ఱములును తెల్లని గుఱ్ఱములును కనబడెను.।
అప్పుడు—నా యేలినవాడా, యివి ఏమని నేనడుగగా 9
నాతో మాటలాడు దూత—ఇవి ఏమియైనది నేను నీకు
తెలియజేతుననెను.। అప్పుడు గొంజి చెట్లలో నిలువ 10
బడియున్న వాడు—ఇవి లోకమంతటను తిరుగులాడు
టకు యెహోవా పంపించిన గుఱ్ఱములని చెప్పెను.।
అవి గొంజిచెట్లమధ్యను నిలువబడిన యెహోవా 11
దూతను చూచి—మేము లోకమంతట తిరుగులాడి
వచ్చి యున్నాము; ఇదిగో లోకులందరు శాంతము
కలిగి నిమ్మళముగా ఉన్నారని చెప్పెను.। అందుకు 12
యెహోవా దూత—సైన్యములకధిపతియగు యెహోవా,
డెబ్బది సంవత్సరములనుండి నీవు యెరూషలేము
మీదను యూదా పట్టణములమీదను కోపముంచి
యున్నావే; యిక ఎన్నాళ్లు కనికరింపకయుందువు
అని మనవిచేయగా। యెహోవా నాతో మాటలాడిన 13
దూతకు ఆదరణయైన మధుర వచనములతో ఉత్తర
మిచ్చెను.। కాబట్టి నాతో మాటలాడుచున్న దూత 14
నాతో ఇట్లనెను—నీవు ప్రకటన చేయవలసినదేమనగా—

సైన్యములకు అధిపతియగు యెహోవా ఈలాగు
సెలవిచ్చుచున్నాడు–నేను యెరూషలేము విష
యములోను సీయోనువిషయములోను అధికాసక్తి
15 కలిగియున్నాను;। నిమ్మళముగా ఉన్న అన్యజనుల
మీద నేను బహుగా కోపించుచున్నాను; ఏలయనగా
నేను కొంచెము కోపపడగా కీడుచేయవలెనన్న
16 తాత్పర్యముతో వారు సహాయులైరి.। కాబట్టి యెహోవా
సెలవిచ్చునదేమనగా–వాత్సల్యముగలవాడనై నేను
యెరూషలేము తట్టు తిరిగియున్నాను; అందులో నా
మందిరము కట్టబడును; యెరూషలేముమీద శిల్ప
కారులు నూలు సాగలాగుదురు; ఇదే సైన్యములకు
17 అధిపతియగు యెహోవా వాక్కు.। నీవు ఇంకను ప్రకటన
చేయవలసినదేమనగా–ఇక నా పట్టణములు
భాగ్యముతో మరి ఎక్కువగా నింపబడును, ఇంకను
యెహోవా సీయోనును ఓదార్చును, యెరూషలే
మును ఆయన ఇకను కోరుకొనును.
18 అప్పుడు నేను తేరిచూడగా నాలుగు కొమ్ములు
19 కనబడెను.। –ఇవి ఏమిటివని నేను నాతో మాటలాడు
చున్న దూతనడుగగా అతడు–ఇవి యూదావారిని
ఇశ్రాయేలువారిని యెరూషలేము నివాసులను చెదర
20 గొట్టిన కొమ్ములనెను.। యెహోవా నలుగురు కంసాలు
21 లను నాకు కనుపరచగా। –వీరేమి చేయబోవుచున్నా
రని నేనడిగినందుకు ఆయన–ఎవడును తలయెత్త
కుండ యూదావారిని చెదరగొట్టిన కొమ్ములు ఇవే.
అయితే వాటిని భయ పెట్టుటకును, యూదాదేశస్థుల
నందరిని చెదరగొట్టుటకై వారిమీద బలాత్కారము
జరిగించిన అన్యజనుల కొమ్ములను పడగొట్టుటకును
వీరు వచ్చియున్నారని నాకు సెలవిచ్చెను.

2 మరియు నేను తేరిచూడగా కొలనూలు చేతపట్టు
2 కొనిన యొకడు నాకు కనబడెను.। నీ వెక్కడికి పోవు
చున్నావని నేనతని నడుగగా అతడు–యెరూషలేము
యొక్క వెడల్పును పొడుగును ఎంతైనది కొలిచిచూడ
3 బోవుచున్నాననెను.। అంతట నాతో మాటలాడుచున్న
దూత బయలుదేరగా మరియొక దూత యతనిని
4 ఎదుర్కొనవచ్చెను.। రెండవ దూత–పరుగెత్తిపోయి
యెరూషలేములో మనుష్యులును పశువులును విస్తార
మైనందున అది ప్రాకారములు లేని మైదానముగా
ఉండునని ఈ యౌవనునికి తెలియజేయుమని మొదటి
5 దూతకు ఆజ్ఞ ఇచ్చెను.। నేను దానిచుట్టు అగ్ని
ప్రాకారముగా ఉందును, నేను దాని మధ్యను నివాసినై
మహిమకు కారణముగా ఉందును; ఇదే యెహోవా
6 వాక్కు.। ఉత్తర దేశములో ఉన్నవారలారా, తప్పించు
కొని రండి; ఆకాశపు నాలుగు వాయువులంత విశాల
ముగా నేను మిమ్మును వ్యాపింపజేసియున్నాను;
7 ఇదే యెహోవా వాక్కు.। బబులోనుదేశములో నివా
సివగు సీయోనూ, అచ్చటనుండి తప్పించుకొని
పొమ్ము; ఇదే యెహోవా వాక్కు–.। సైన్యములకు 8
అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా–
మిమ్మును ముట్టినవాడు తన కనుగుడ్డును
ముట్టినవాడని యెంచి తనకు ఘనత తెచ్చుకొనదలచి,
మిమ్మును దోచుకొనిన అన్య జనులయొద్దకు ఆయన
నన్ను పంపియున్నాడు.। నేను నా చేతిని వారిమీద 9
ఆడించగా వారు తమ దాసులకు దోపుడు సొమ్మగు
దురు; అప్పుడు సైన్యములకు అధిపతియగు యెహోవా
నన్ను పంపియున్నాడని మీరు తెలిసికొందురు.।
సీయోను నివాసులారా, నేను వచ్చి మీ మధ్యను 10
నివాసముచేతును; సంతోషముగానుండి పాటలు
పాడుడి; ఇదే యెహోవా వాక్కు.। ఆ దినమున అన్య 11
జనులనేకులు యెహోవాను హత్తుకొని నాకు జనుల
గుదురు, నేను మీ మధ్య నివాసము చేతును; అప్పుడు
యెహోవా నన్ను మీ యొద్దకు పంపియున్నాడని
మీరు తెలిసి కొందురు.। మరియు తనకు స్వాస్థ్యమని 12
యెహోవా ప్రతిష్ఠితమైన దేశములో యూదాను
స్వతంత్రించుకొనును, యెరూషలేమును ఆయన
ఇకను కోరుకొనును.। సకలజనులారా, యెహోవా తన 13
పరిశుద్ధమైన నివాసము విడిచి వచ్చుచున్నాడు,
ఆయన సన్నిధిని మౌనులై యుండుడి.

మరియు యెహోవా దూతయెదుట ప్రధాన యాజ 3
కుడైన యెహోషువ నిలువబడుటయు, సాతాను
ఫిర్యాదియై అతని కుడిపార్శ్వమున నిలువబడుటయు
అతడు నాకు కనుపరచెను.। –సాతానూ, యెహోవా 2
నిన్ను గద్దించును, యెరూషలేమును కోరుకొను
యెహోవా నిన్ను గద్దించును ఇతడు అగ్నిలోనుండి
తీసిన కొరవివలెనే యున్నాడుగదా అని యెహోవా
దూత సాతానుతో అనెను.। యెహోషువ మలిన 3
వస్త్రములు ధరించినవాడై దూత సముఖములో
నిలువబడియుండగా। దూత దగ్గర నిలిచియున్న 4
వారిని పిలిచి–ఇతని మైలబట్టలు తీసివేయుడని ఆజ్ఞా
పించి–నేను నీ దోషమును పరిహరించి ప్రశస్తమైన
వస్త్రములతో నిన్ను అలంకరించుచున్నాను అని సెల
విచ్చెను.। –అతని తలమీద తెల్లని పాగా పెట్టించుడని 5
నేను మనవిచేయగా వారు అతని తలమీద తెల్లని
పాగాపెట్టి వస్త్రములతో అతనిని అలంకరించిరి;
యెహోవా దూత దగ్గర నిలుచుండెను.। అప్పుడు 6
యెహోవా దూత యెహోషువకు ఈలాగు ఆజ్ఞ
ఇచ్చెను.। –సైన్యములకు అధిపతియగు యెహోవా 7
సెలవిచ్చునదేమనగా–నా మార్గములలో నడుచుచు
నేను నీ కప్పగించిన దానిని భద్రముగా గైకొనిన
యెడల, నీవు నా మందిరముమీద అధికారివై నా
ఆవరణములను కాపాడువాడవగుదువు; మరియు

ఇక్కడ నిలువబడు వారికి కలిగినట్లు నా సన్నిధిని
8 నిలుచు భాగ్యము నీ కిత్తును.। ప్రధాన యాజకుడవైన
యెహోషువా, నీ యెదుట కూర్చుండు నీ సహకారులు
సూచనలుగా ఉన్నారు; నీవును వారును నా మాట
ఆలకింపవలెను, ఏదనగా చిగురు అను నా సేవకుని
9 నేను రప్పింపబోవుచున్నాను.। యెహోషువ యెదుట
నేనుంచిన రాతిని తేరి చూడుడి, ఆ రాతికి ఏడు
నేత్రములున్నవి, దాని చెక్కడపు పని చేయువాడను
నేను. ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా
వాక్కు; మరియు ఒక దినములోగానే నేను ఈ దేశము
10 యొక్క దోషమును పరిహరింతును;। ఆ దినమున
ద్రాక్షచెట్లక్రిందను అంజూరపు చెట్ల క్రిందను కూర్చుండు
టకు మీరందరు ఒకరినొకరు పిలుచుకొని పోవుదురు;
ఇదే సైన్యములకు అధిపతియగు యెహోవా వాక్కు.

4 నాతో మాటలాడుచున్న దూత తిరిగి వచ్చి నిద్ర
2 పోయిన యొకని లేపినట్లు నన్ను లేపి। నీకు ఏమి
కనబడుచున్నదని యడుగగా నేను – సువర్ణమయమైన
దీపస్తంభమును దానిమీద ఒక ప్రమిదెయును, దీప
స్తంభమునకు ఏడు దీపములును దీపమునకు ఏడేసి
3 గొట్టములును కనబడుచున్నవి.। మరియు రెండు ఒలీవ
చెట్లు దీపస్తంభమునకు కుడిప్రక్క ఒకటియు ఎడమ
4 ప్రక్క ఒకటియు కనబడుచున్నవని చెప్పి। –నా
యేలినవాడా, యిదేమిటియని నాతో మాటలాడుచున్న
5 దూత నడిగితిని.। నాతో మాటలాడుచున్న దూత ఇదే
మిటో నీకు తెలియదా యని నన్నడుగగా – నేను – నా
6-7 యేలినవాడా, నాకు తెలియ దంటిని.। అప్పుడతడు
నాతో ఇట్లనెను – జెరుబ్బాబెలునకు ప్రత్యక్షమగు
యెహోవా వాక్కు ఇదే; శక్తిచేతనైనను బలముచేతనై
ననుకాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు
అధిపతియగు యెహోవా సెలవిచ్చెను. గొప్ప పర్వ
తమా, జెరుబ్బాబెలును అడ్డగించుటకు నీవు ఏమాత్రపు
దానవు? నీవు చదునుభూమి వగుదువు; –కృప
కలుగును గాక కృప కలుగునుగాక అని జనులు కేకలు
వేయగా అతడు పైరాయి తీసికొని పెట్టించును.।
8 యెహోవా వాక్కు మరల నాకు ప్రత్యక్షమై యీలాగు
9 సెలవిచ్చెను–। జెరుబ్బాబెలు చేతులు ఈ మందిరపు
పునాది వేసియున్నవి, అతని చేతులు ముగించును,
అప్పుడు సైన్యములకు అధిపతియగు యెహోవా
నన్ను మీయొద్దకు పంపియున్నాడని నీవు తెలిసి
10 కొందువు.। కార్యములు అల్పములై యున్న కాలమును
తృణీకరించిన వాడెవడు? లోకమంతటను సంచారము
చేయు యెహోవాయొక్క యేడు నేత్రములు జెరుబ్బా
బెలు చేతిలో గుండు నూలుండుటచూచి సంతోషిం
చును.। దీపస్తంభమునకు ఇరుప్రక్కలనుండు ఈ రెండు 11
ఒలీవచెట్లు ఏమిటివనియు,। రెండు బంగారపు కొమ్ము 12
లలోనుండి సువర్ణ తైలమును కుమ్మరించు ఒలీవ
చెట్లకున్న రెండు కొమ్మలును ఏమిటివనియు నేన
తనిని నడుగగా। అతడు నాతో–ఇవేమిటివని నీకు 13
తెలియదాయనెను – నా యేలినవాడా, నాకు తెలియ
దని నేననగా। అతడు – వీరిద్దరు సర్వలోకనాథుడగు 14
యెహోవాయొద్ద నిలువబడుచు తైలము[1] పోయువారై
యున్నారనెను.

నేను మరల తేరిచూడగా ఎగిరిపోవు పుస్తకమొకటి 5
నాకు కనబడెను.। నీకేమి కనబడుచున్నదని అతడు 2
నన్నడుగగా నేను,–ఇరువైమూరల నిడివియు పది
మూరల వెడల్పునుగల యెగిరిపోవు పుస్తకమొకటి
నాకు కనబడుచున్నదంటిని.। అందుకతడు నాతో 3
ఇట్లనెను – ఇది భూమియంతటిమీదికి బయలువెళ్లు
శాపమే; దానికి ఒక ప్రక్కను వ్రాసియున్న దానిని
బట్టి దొంగిలువారందరును కొట్టివేయబడుదురు;
రెండవ ప్రక్కను వ్రాసియున్న దానినిబట్టి అప్రమాణికు
లందరును కొట్టివేయబడుదురు.। ఇదే సైన్యములకు 4
అధిపతియగు యెహోవా వాక్కు – నేనే దాని బయలు
దేరజేయుచున్నాను; అది దొంగల యిండ్లలోను, నా
నామమునుబట్టి అబద్ధప్రమాణము చేయువారి యిండ్ల
లోను ప్రవేశించి వారి యిండ్లలో ఉండి వాటిని వాటి
దూలములను రాళ్లను నాశనము చేయును.

అప్పుడు నాతో మాటలాడుచున్న దూత బయలు 5
వెళ్లి–నీవు నిదానించి చూచి ఇవతలకు వచ్చునదేమిటో
కనిపెట్టుమని నాతో చెప్పగా। ఇదేమిటియని నేనడి 6
గితిని. అందుకతడు–ఇది కొల, ఇది బయలువెళ్లు
తూము అనెను; మరియు లోకమంతటను జనులు
ఈలాగున కనబడుదురని చెప్పెను.। అప్పుడు సీసపు 7
బిళ్లను తీయగా కొల తూములో కూర్చున్న యొక
స్త్రీ కనబడెను.। అప్పుడతడు–ఇది దోషమూర్తి యని 8
నాతో చెప్పి తూములో దాని పడవేసి సీసపుబిళ్లను
తూముమీద నుంచెను.। నేను మరల తేరి చూడగా 9
ఇద్దరు స్త్రీలు బయలుదేరిరి; సంకుబుడి కొంగ రెక్కల
వంటి రెక్కలు వారి కుండెను, గాలి వారి రెక్కలను
ఆడించుచుండెను, వారు వచ్చి తూమును భూమ్యా
కాశముల మధ్యకు ఎత్తి దాని మోసిరి.। వీరు ఈ 10
తూమును ఎక్కడికి తీసికొని పోవుదురని నాతో మాట
లాడుచున్న దూతను నేనడుగగా। –షీనారుదేశమందు 11
దానికొక సాలను కట్టుటకు వారు పోవుచున్నారు; అది
సిద్ధమైనప్పుడు అక్కడ దానిని పీఠముమీద పెట్టి
యుంచుదురని అతడు నాకుత్తరమిచ్చెను.

[1] అభిషేకము పొందినవారు.

6 నేను మరల తేరిచూడగా రెండు పర్వతముల మధ్య
నుండి నాలుగు రథములు బయలుదేరుచుండెను, ఆ
2 పర్వతములు ఇత్తడి పర్వతములై యుండెను.। మొదటి
రథమునకు ఎఱ్ఱని గుఱ్ఱములు, రెండవ రథమునకు
3 నల్లని గుఱ్ఱములు,। మూడవ రథమునకు తెల్లని
గుఱ్ఱములు నాలుగవ రథమునకు చుక్కలు చుక్కలుగల
4 బలమైన గుఱ్ఱములుండెను.। నా యేలినవాడా,
యివేమిటియని నాతో మాటలాడుచున్న దూతను
5 నేనడుగగా। అతడు నాతో ఇట్లనెను–ఇవి సర్వలోక
నాధుడగు యెహోవా సన్నిధిని విడిచి బయలు వెళ్లు
6 ఆకాశపు చతుర్వాయువులు.। నల్లని గుఱ్ఱములున్న
రథము ఉత్తర దేశములోనికి పోవునది: తెల్లని
గుఱ్ఱములున్న రథము వాటి వెంబడిపోవును, చుక్కలు
చుక్కలుగల గుఱ్ఱములుగల రథము దక్షిణ దేశములోనికి
7 పోవును.। బలమైన గుఱ్ఱములు బయలువెళ్లి లోక
మంతట సంచరింప ప్రయత్నింపగా, –పోయి లోక
మందంతట సంచరించుడని అతడు సెలవిచ్చెను గనుక
8 అవి లోకమందంతట సంచరించుచుండెను.। అప్పు
డతడు నన్ను పిలిచి–ఉత్తరదేశములోనికి పోవు వాటిని
చూడుము; అవి ఉత్తరదేశమందు నా ఆత్మను నెమ్మది
పరచునని నాతో అనెను.

9 మరియు యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై
10 సెలవిచ్చినదేమనగా। –చెరపట్టబడినవారిలో బబు
లోనునుండి వచ్చిన హెల్దయి టోబీయా యెదాయా
అనువారు జెఫన్యా కుమారుడగు యోషీయా యింట
దిగియున్నారు; వారు చేరిన దినముననే నీవు ఆ
11 యింటికిపోయి। వారి నడిగి వెండి బంగారములను
తీసికొని కిరీటముచేసి ప్రధాన యాజకుడును యెహో
జాదాకు కుమారుడునైన యెహోషువ తలమీద ఉంచి।
12 అతనితో ఇట్లనుము–సైన్యములకు అధిపతియగు
యెహోవా సెలవిచ్చునదేమనగా–చిగురు అను ఒకడు
కలడు; అతడు తన స్థలములోనుండి చిగుర్చును,
13 అతడు యెహోవా ఆలయము కట్టును.। అతడే యెహో
వా ఆలయము కట్టును; అతడు ఘనత వహించుకొని
సింహాసనాసీనుడై యేలును, సింహాసనాసీనుడై
అతడు[1] యాజకత్వము చేయగా ఆ యిద్దరికి
14 సమాధానకరమైన యోచనలు కలుగును.। ఆ కిరీటము
యెహోవా ఆలయములో జ్ఞాపకార్థముగా ఉంచబడి,
హేలెమునకును టోబీయాకును యెదాయాకును
జెఫన్యా కుమారుడైన హేనునకును ఉండును.।
15 దూరముగా ఉన్నవారు వచ్చి యెహోవా ఆలయమును
కట్టుదురు, అప్పుడు యెహోవా నన్ను మీ యొద్దకు
పంపెనని మీరు తెలిసికొందురు; మీ దేవుడైన
యెహోవా మాట మీరు జాగ్రత్తగా ఆలకించినయెడల
ఈలాగు జరుగును.

రాజైన దర్యావేషు ఏలుబడియందు నాలుగవ 7
సంవత్సరము కిస్లేవు అను తొమ్మిదవ నెల నాలుగవ
దినమున బేతేలువారు షెరెజెరును రెగెమ్మెలెకును
తమ వారిని పంపి। –ఇన్ని సంవత్సరములు మేము 2
దుఃఖించినట్లు అయిదవ నెలలో ఉపవాసముండి
దుఃఖింతుమా అని। యెహోవాను శాంతిపరచుటకై 3
మందిరము నొద్దనున్న యాజకులను ప్రవక్తలను మనవి
చేయగా। సైన్యములకు అధిపతియగు యెహోవా 4
వాక్కు నాకు ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా। –దేశపు 5
జనులందరికిని యాజకులకును నీవీ మాట తెలియ
జేయవలెను. ఈ జరిగిన డెబ్బది సంవత్సరములు
ఏటేట అయిదవ నెలను ఏడవ నెలను మీరు ఉపవాస
ముండి దుఃఖము సలుపుచు వచ్చినప్పుడు, నాయందు
భక్తికలిగియే ఉపవాసముంటిరా?। మరియు మీరు 6
ఆహారము పుచ్చుకొనినప్పుడు స్వప్రయోజనమునకే
గదా పుచ్చుకొంటిరి; మీరు పానము చేసినప్పుడు
స్వప్రయోజనమునకే గదా పానము చేసితిరి.। యెరూ 7
షలేములోను దాని చుట్టును పట్టణములలోను దక్షిణ
దేశములోను మైదానములోను జనులు విస్తరించి
క్షేమముగా ఉన్నకాలమున పూర్వికులగు ప్రవక్తల
ద్వారా యెహోవా ప్రకటన చేసిన ఆజ్ఞలను మీరు
మనస్సునకు తెచ్చుకొనకుండవచ్చునా?

మరియు యెహోవా వాక్కు జెకర్యాకు ప్రత్యక్షమై 8
సెలవిచ్చినదేమనగా। –సైన్యములకధిపతియగు 9
యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చియున్నాడు – సత్యము
ననుసరించి తీర్పు తీర్చుడి, ఒకరియందొకరు కరుణా
వాత్సల్యములు కనుపరచుకొనుడి.। విధవరాండ్రను 10
తండ్రిలేనివారిని పరదేశులను దరిద్రులను బాధపెట్ట
కుడి, మీ హృదయమందు సహోదరులలో ఎవరికిని
కీడు చేయ దలచకుడి.। అయితే వారు ఆలకింపనొల్లక 11
మూర్ఖులై వినకుండ చెవులు మూసికొనిరి.। ధర్మశాస్త్ర 12
మును, పూర్వికులైన ప్రవక్తల ద్వారా సైన్యములకు
అధిపతియగు యెహోవా తన ఆత్మ ప్రేరేపణచేత
తెలియజేసిన మాటలను, తాము వినకుండునట్లు
హృదయములను కురువిందమువలె కఠినపరచుకొనిరి
గనుక సైన్యములకుఅధిపతియగు యెహోవా యొద్ద
నుండి మహోగ్రత వారిమీదికి వచ్చెను.। కావున సైన్య 13
ములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదే
మనగా–నేను పిలిచినప్పుడు వారు ఆలకింపకపోయిరి
గనుక వారు పిలిచినప్పుడు నేను ఆలకింపను.।
మరియు వారెరుగని అన్యజనులలో నేను వారిని 14

[1] ఒకడు.

చెదరగొట్టుదును. వారు తమ దేశమును విడిచినమీదట
అందులో ఎవరును సంచరింపకుండ అది పాడగును;
ఈలాగున వారు మనోహరమైన తమ దేశమునకు
నాశనము కలుగజేసియున్నారు.

8 మరియు సైన్యములకు అధిపతియగు యెహోవా
2 వాక్కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను.। –సైన్య
ములకు అధిపతియగు యెహోవా ఆజ్ఞ ఇచ్చునదే
మనగా –మిగుల ఆసక్తితో నేను సీయోను విషయ
మందు రోషము వహించియున్నాను. బహు రౌద్రము
గలవాడనై దాని విషయమందు నేను రోషము వహించి
3 యున్నాను.। యెహోవా సెలవిచ్చునదేమనగా–నేను
సీయోను నొద్దకు మరల వచ్చి, యెరూషలేములో
నివాసముచేతును, సత్యమును అనుసరించు పురమ
నియు, సైన్యములకు అధిపతియగు యెహోవా పర్వ
తము పరిశుద్ధ పర్వతమనియు పేర్లు పెట్టబడును.।
4 సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదే
మనగా–అందరును వృద్ధత్వముచేత కఱ్ఱపట్టుకొని,
వృద్ధులేమి వృద్ధురాండ్రేమి ఇంకను యెరూషలేము
5 వీధులలో కూర్చుందురు.। ఆ పట్టణపు వీధులు ఆట
లాడు మగ పిల్లలతోను ఆడు పిల్లలతోను నిండియుం
6 డును.। సైన్యములకు అధిపతియగు యెహోవా సెల
విచ్చునదేమనగా–ఆ దినములందు శేషించియున్న
జనులకిది ఆశ్చర్యమని తోచినను నాకును ఆశ్చర్యమని
7 తోచునా? యిదే యెహోవా వాక్కు.। సైన్యములకు
అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా–
తూర్పు దేశములోనుండియు పడమటి దేశములో
నుండియు నేను నా జనులను రప్పించి రక్షించి।
8 యెరూషలేములో నివసించుటకై వారిని తోడుకొని
వచ్చెదను, వారు నా జనులై యుందురు, నేను వారికి
దేవుడనై యుందును; ఇది నీతి సత్యములనుబట్టి
9 జరుగును.। సైన్యములకు అధిపతియగు యెహోవా
సెలవిచ్చునదేమనగా–సైన్యములకు అధిపతియగు
యెహోవా మందిరమును కట్టుటకై దాని పునాదివేసిన
దినమున ప్రవక్తలనోటపలుకబడిన మాటలు ఈ
కాలమున వినువారలారా, ధైర్యము తెచ్చుకొనుడి.।
10 ఆ దినములకు ముందు మనుష్యులకు కూలి దొరకక
యుండెను, పశువుల పనికి బాడిగ దొరకకపోయెను,
తన పనిమీద పోవువానికి శత్రుభయముచేత నెమ్మది
లేకపోయెను; ఏలయనగా ఒకరిమీదికొకరిని నేను
11 రేపుచుంటిని.। అయితే పూర్వదినములలో నేను ఈ
జనులలో శేషించిన వారికి విరోధినైనట్లు ఇప్పుడు
12 విరోధిగా ఉండను.। సమాధానసూచకమైన ద్రాక్ష చెట్లు
ఫలమిచ్చును, భూమి పండును, ఆకాశమునుండి
మంచు కురియును, ఈ జనులలో శేషించినవారికి
వీటి నన్నిటిని నేను స్వాస్థ్యముగా ఇత్తును; ఇదే సైన్య
ములకు అధిపతియగు యెహోవా వాక్కు.। యూదా 13
వారలారా, ఇశ్రాయేలువారలారా, మీరు అన్యజనులలో
నేలాగు శాపాస్పదమై యుంటిరో ఆలాగే మీరు
ఆశీర్వాదాస్పదమగునట్లు నేను మిమ్మును రక్షింతును;
భయపడక ధైర్యము తెచ్చుకొనుడి.। సైన్యములకు 14
అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా–మీ
పితరులు నాకు కోపము పుట్టింపగా దయ తలచక
నేను మీకు కీడుచేయ నుద్దేశించినట్లు। ఈ కాలమున 15
యెరూషలేమునకును యూదావారికిని మేలు చేయ
నుద్దేశించుచున్నాను గనుక భయపడకుడి.। మీరు 16
చేయవలసిన కార్యము లేవనగా, ప్రతివాడు తన
పొరుగు వానితో సత్యమే మాటలాడవలెను, సత్య
మునుబట్టి సమాధానకరమైన న్యాయమునుబట్టి మీ
గుమ్మములలో తీర్పు తీర్చవలెను.। తన పొరుగువాని 17
మీద ఎవడును దుర్యోచన యోచింపకూడదు, అబద్ధ
ప్రమాణముచేయ నిష్టపడకూడదు, ఇట్టివన్నియు నాకు
అసహ్యములు; ఇదే యెహోవా వాక్కు.

మరియు సైన్యములకు అధిపతియగు యెహోవా 18
వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను.।
సైన్యములకు అధిపతియగు యెహోవా ఆజ్ఞ ఇచ్చున 19
దేమనగా–నాలుగవ నెలలోని ఉపవాసము, అయిదవ
నెలలోని ఉపవాసము, ఏడవ నెలలోని ఉపవాసము,
పదియవ నెలలోని ఉపవాసము యూదా యింటివారికి
సంతోషమును ఉత్సాహమును పుట్టించు మనోహరము
లైన పండుగలగును. కాబట్టి సత్యమును సమాధాన
మును ప్రియముగా ఎంచుడి.। సైన్యములకు అధిపతి 20
యగు యెహోవా సెలవిచ్చునదేమనగా–జనము
లును అనేక పట్టణముల నివాసులును ఇంకను వత్తురు.।
ఒక పట్టణపువారు మరియొక పట్టణపువారి యొద్దకు 21
వచ్చి–ఆలస్యముచేయక యెహోవాను శాంతిపర
చుటకును, సైన్యములకు అధిపతియగు యెహోవాను
వెదకుటకును మనము పోదము రండి అని చెప్పగా
వారు–మేమును వత్తుమందురు.। అనేక జనములును 22
బలముగల జనులును యెరూషలేములో సైన్యము
లకు అధిపతియగు యెహోవాను వెదకుటకును,
యెహోవాను శాంతిపరచుటకును వత్తురు.। సైన్యము 23
లకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమ
నగా–ఆ దినములలో ఆయా భాషలు మాటలాడు
అన్యజనులలో పదేసిమంది యొక యూదుని చెంగు
పట్టుకొని–దేవుడు మీకు తోడుగా ఉన్నాడను సంగతి
మాకు వినబడినది గనుక మేము మీతో కూడ వత్తుమని
చెప్పుదురు.

9 హద్రాకు దేశమునుగూర్చియు దమస్కు పట్టణ
మునుగూర్చియు వచ్చిన దేవోక్తి। ఏలయనగా 2
యెహోవా సర్వ నరులను ఇశ్రాయేలీయుల గోత్రపు

వారినందరిని లక్ష్యపెట్టువాడు గనుక, దాని సరిహద్దును
అనుకొనియున్న హమాతునుగూర్చియు, జ్ఞాన
సమృద్ధిగల తూరు సీదోనులనుగూర్చియు అది
3 వచ్చెను.। తూరు పట్టణపువారు ప్రాకారముగల కోటను
కట్టుకొని, యిసుక రేణువులంత విస్తారముగా వెండిని,
వీధులలోని కసువంత విస్తారముగా సువర్ణమును
4 సమకూర్చుకొనిరి.। యెహోవా సముద్ర మందుండు
దాని బలమును నాశనముచేసి దాని ఆస్తిని పరులచేతి
5 కప్పగించును, అది అగ్నిచేత కాల్చబడును.। అష్కె
లోను దానిని చూచి జడియును, గాజా దానిని చూచి
బహుగా వణకును, ఎక్రోనుపట్టణము తాను నమ్ముకొని
నది అవమానము నొందగా చూచి భీతినొందును,
గాజారాజు లేకుండపోవును, అష్కెలోను నిర్జనముగా
6 ఉండును.। అష్డోదులో సంకరజనము కాపురముండును,
ఫిలిష్తీయుల అతిశయాస్పదమును నేను నాశనము
7 చేసెదను.। వారి నోటనుండి రక్తమును వారికను తిన
కుండ వారి పండ్లనుండి హేయమైన మాంసమును
నేను తీసివేసెదను. వారును శేషముగా నుందురు,
మన దేవునికి వారు యూదా వారిలో పెద్దలవలె
నుందురు, ఎక్రోనువారును యెబూసీయులవలె
8 నుందురు.। నేను కన్నులారా చూచితిని గనుక
బాధించువారు ఇకను సంచరింపకుండను, తిరుగు
లాడు సైన్యములు నా మందిరముమీదికి రాకుండను
దానిని కాపాడుకొనుటకై నేనొక దండు పేటను ఏర్పర
చెదను.

9 సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి;
యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి;
నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై,
గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీయొద్దకు వచ్చు
10 చున్నాడు.। ఎఫ్రాయిములో రథములుండకుండ నేను
చేసెదను, యెరూషలేములో గుఱ్ఱములు లేకుండ
చేసెదను, యుద్ధపువిల్లు లేకుండ పోవును, నీ రాజు
సమాధానవార్త అన్యజనులకు తెలియజేయును,
సముద్రమునుండి సముద్రమువరకు యూఫ్రటీసు నది
మొదలుకొని భూదిగంతమువరకు అతడు ఏలును.।
11 మరియు నీవు చేసిన నిబంధన రక్తమునుబట్టి తాము
పడిన నీరులేని గోతిలోనుండి చెరపట్టబడిన నీవారిని
12 నేను విడిపించెదను.। బంధకములలో పడియుండియు
నిరీక్షణగలవారలారా, మీ కోటను మరల ప్రవేశించుడి,
రెండంతలుగా మీకు మేలు చేసెదనని నేడు నేను
13 మీకు తెలియజేయుచున్నాను.। యూదావారిని నాకు
విల్లుగా వంచుచున్నాను, ఎఫ్రాయిము వారిని బాణము
లుగా చేయుచున్నాను. సీయోనూ, నీ కుమారులను
రేపుచున్నాను, శూరుడు ఖడ్గము ప్రయోగించునట్లు
నేను నిన్ను ప్రయోగింతును. గ్రేకీయులారా, సీయోను
కుమారులను మీమీదికి రేపుచున్నాను.। యెహోవా 14
వారికి పైగా ప్రత్యక్షమగును, ఆయన బాణములు
మెరుపువలె విడువబడును, ప్రభువగు యెహోవా
బాకానాదము చేయుచు దక్షిణదిక్కునుండి వచ్చు
గొప్ప సుడిగాలితో బయలుదేరును.। సైన్యములకు 15
అధిపతియగు యెహోవా వారిని కాపాడును గనుక
వారు భక్షించుచు, వడిసెలరాళ్లను అణగద్రొక్కుచు
త్రాగుచు, ద్రాక్షారసము త్రాగువారివలె బొబ్బలిడుచు,
బలిపశురక్త పాత్రలును బలిపీఠపుమూలలును నిండు
నట్లు రక్తముతో నిండియుందురు.। నా జనులు 16
యెహోవా దేశములో కిరీటమందలి రత్నములవలె
నున్నారు గనుక కాపరి తన మందను రక్షించునట్లు
వారి దేవుడైన యెహోవా ఆ దినమున వారిని రక్షిం
చును.। వారు ఎంతో క్షేమముగా ఉన్నారు, ఎంతో 17
సొగసుగా ఉన్నారు; ధాన్యముచేత యౌవనులును
క్రొత్త ద్రాక్షారసముచేత యౌవన స్త్రీలును వృద్ధి నొందు
దురు.

## 10

కడవరి వానకాలమున వర్షము దయచేయుమని
యెహోవాను వేడుకొనుడి. ప్రతివాని చేనిలోను పైరు
మొలుచునట్లు యెహోవా మెరుపులను పుట్టించును,
ఆయన వానలు మెండుగా కురిపించును.। గృహ 2
దేవతలు వ్యర్థమైన మాటలు పలికిరి, సోదెగాండ్రకు
నిరర్థకమైన దర్శనములు కలిగినవి, మోసముతో
కలలకు భావము చెప్పిరి, మాయగల భావములు చెప్పి
ఓదార్చిరి. కాబట్టి గొఱ్ఱెలమంద తిరుగులాడునట్లు
జనులు తిరుగులాడిరి, కాపరి లేక బాధనొందిరి.। నా 3
కోపాగ్ని మండుచు కాపరులమీద పడును, మేకలను[1]
నేను శిక్షించెదను, సైన్యములకు అధిపతియగు
యెహోవా తన మందయగు యూదావారిని దర్శించి
వారిని తనకు రాజకీయములగు అశ్వములవంటివారి
నిగా చేయును.। వారిలోనుండి మూల రాయి పుట్టును, 4
మేకును యుద్ధపువిల్లును వారిచేత కలుగును, బాధిం
చువాడు వారిలోనుండి బయలుదేరును.। వారు 5
యుద్ధముచేయుచు వీధుల బురదలో శత్రువులను
త్రొక్కు పరాక్రమశాలులవలె ఉందురు. యెహోవా
వారికి తోడై యుండును గనుక వారు యుద్ధముచేయగా
గుఱ్ఱములను ఎక్కువారు సిగ్గునొందుదురు.। నేను 6
యూదా వారిని బలశాలురుగా చేసెదను, యోసేపు
సంతతివారికి రక్షణ కలుగజేసి వారికి నివాసస్థలము
ఇచ్చెదను, నేను వారియెడల జాలిపడుదును, నేను
వారి దేవుడనైన యెహోవాను, నేను వారి మనవి

[1] నాయకులను.

ఆలకింపగా నేను వారిని విడిచిపెట్టిన సంగతి వారు
7 మరచిపోవుదురు.। ఎఫ్రాయిమువారు బలాఢ్యులవంటి
వారగుదురు, ద్రాక్షారసపానము చేయువారు సంతో
షించునట్లు వారు మనస్సున ఆనందింతురు, వారి
బిడ్డలు దాని చూచి ఆనందపడుదురు, యెహోవాను
బట్టివారు హృదయపూర్వకముగా ఉల్లసించుదురు.।
8 నేను వారిని విమోచించియున్నాను గనుక వారిని ఈల
వేసి పిలిచి సమకూర్చెదను, మునుపు విస్తరించినట్లు
9 వారు విస్తరించుదురు.। అన్యజనులలో నేను వారిని
విత్తగా దూరదేశములలో వారు నన్ను జ్ఞాపకము చేసి
కొందురు, వారును వారి బిడ్డలును సజీవులై తిరిగి
10 వత్తురు,। ఐగుప్తు దేశములోనుండి వారిని మరల
రప్పించి అష్షూరు దేశములోనుండి సమకూర్చి, యెక్క
డను చోటు చాలనంత విస్తారముగా గిలాదు దేశము
లోనికిని లెబానోను దేశము లోనికిని వారిని తోడుకొని
11 వచ్చెదను.। యెహోవా దుఃఖసముద్రమునుదాటి సము
ద్రతరంగములను అణచివేయును, నైలునదియొక్క
లోతైన స్థలములను ఆయన ఎండజేయును, అష్షూరీ
యుల అతిశయాస్పదము కొట్టివేయబడును, ఐగుప్తీ
12 యులు రాజదండమును పోగొట్టుకొందురు.। నేను
వారిని యెహోవాయందు బలశాలురగా చేయుదును,
ఆయన నామము స్మరించుచు వారు వ్యవహరింతురు;
ఇదే యెహోవా వాక్కు.

## 11

లెబానోనూ, అగ్నివచ్చి నీ దేవదారు వృక్షములను
కాల్చివేయునట్లు నీ ద్వారములను తెరువుము.।
2 దేవదారు వృక్షములు కూలెను, వృక్షరాజములు పాడై
పోయెను; సరళవృక్షములారా, అంగలార్చుడి చిక్కని
అడవి నరకబడెను; సిందూరవృక్షములారా, అంగ
3 లార్చుడి.। గొఱ్ఱెబోయల రోదన శబ్దము వినబడు
చున్నది, ఏలయనగా వారి అతిశయాస్పదము లయ
మాయెను. కొదమ సింహముల గర్జనము వినబడు
చున్నది, ఏలయనగా యొర్దాను యొక్క మహారణ్యము
4 పాడైపోయెను.। నా దేవుడైన యెహోవా సెలవిచ్చునదే
మనగా–వధకేర్పడిన గొఱ్ఱెలమందను మేపుము.।
5 వాటిని కొనువారు వాటిని చంపియు నిరపరాధులమని
యనుకొందురు; వాటిని అమ్మినవారు–మాకు బహు
ద్రవ్యము దొరుకుచున్నది, యెహోవాకు స్తోత్రమని
చెప్పుకొందురు; వాటిని కాయువారు వాటి యెడల
6 కనికరము చూపరు.। ఇదే యెహోవా వాక్కు–నేనికను
దేశనివాసులను కనికరింపక ఒకరిచేతికి ఒకరిని, వారి
రాజుచేతికి వారినందరిని అప్పగింతును, వారు దేశ
మును, నాశనముచేయగా వారి చేతిలోనుండి నేనెవరిని
7 విడిపింపను.। కాబట్టి నేను సౌందర్యమనునట్టియు[1]
బంధక మనునట్టియు[2] రెండు కఱ్ఱలు చేతపట్టుకొని
వధకేర్పడిన గొఱ్ఱెలను ముఖ్యముగా వాటిలో మిక్కిలి
బలహీనమైన వాటిని మేపుచువచ్చితిని.। ఒక నెలలోగా 8
కాపరులలో ముగ్గురిని సంహరించితిని; ఏలయనగా
నేను వారి విషయమై సహనము లేనివాడను కాగా
వారు నా విషయమై ఆయాసపడిరి.। కాబట్టి నేనికను 9
మిమ్మును కాపుకాయను; చచ్చునది చావవచ్చును,
నశించునది నశింపవచ్చును, మిగిలినవి యొకదాని
మాంసము ఒకటి తినవచ్చును అనిచెప్పి। సౌందర్య 10
మను కఱ్ఱను తీసికొని జనులందరితో నేను చేసిన
నిబంధనను భంగము చేయునట్లు దానిని విరిచితిని.।
అది విరువబడిన దినమున నేను చెప్పినది యెహోవా 11
వాక్కు అని మందలో బలహీనములై నన్ను కనిపెట్టు
కొనియున్న గొఱ్ఱెలు తెలిసికొనెను.। –మీకు అను 12
కూలమైనయెడల నా కూలి నాకియ్యుడి, లేనియెడల
మానివేయుడని నేను వారితో అనగా వారు నా కూలికై
ముప్పది తులముల వెండి తూచి యిచ్చిరి.। యెహోవా 13
–యెంతో అబ్బురముగా వారు నా కేర్పరచిన క్రయ
ధనమును కుమ్మరికి పారవేయుమని నాకు ఆజ్ఞ
ఇయ్యగా నేను ఆ ముప్పదితులముల వెండిని తీసికొని
యెహోవా మందిరములో కుమ్మరికి పారవేసితిని.।
అప్పుడు బంధకమనునట్టి నా రెండవ కఱ్ఱను తీసికొని 14
యూదావారికిని ఇశ్రాయేలువారికిని కలిగిన సహోదర
బంధమును భంగము చేయునట్లు దానివిరిచితిని.

అప్పుడు యెహోవా నాకు సెలవిచ్చినదేమనగా– 15
ఇప్పుడు బుద్ధిలేని యొక కాపరి పనిముట్లను తీసి
కొమ్ము.। ఏలయనగా దేశమందు నేనొక కాపరిని నియ 16
మింపబోవుచున్నాను; అతడు నశించుచున్న గొఱ్ఱెలను
కనిపెట్టడు, చెదరిపోయినవాటిని వెదకడు, విరిగి
పోయినదాని బాగుచేయడు, పుష్టిగా ఉన్నదాని కాపు
కాయడు గాని క్రొవ్వినవాటి మాంసమును భక్షించుచు
వాటి డెక్కలను తుత్తునియలగా చేయుచుండును.।
మందను విడనాడు పనికిమాలిన కాపరికి శ్రమ; అతని 17
చెయ్యియు కుడికన్నును తెగవేయబడును; అతని
చెయ్యి బొత్తిగా ఎండిపోవును అతని కుడికంటికి దృష్టి
బొత్తిగా తప్పును.

## 12

దేవోక్తి ఇశ్రాయేలీయులనుగూర్చి వచ్చిన యెహో
వావాక్కు. ఆకాశమండలమును విశాలపరచి భూమికి
పునాదివేసి మనుష్యుల అంతరంగములో జీవాత్మను
సృజించు యెహోవా సెలవిచ్చునదేమనగా
–నేను యెరూషలేము చుట్టునున్న జనులకందరికి 2
మత్తు పుట్టించు పాత్రగా చేయబోవుచున్నాను; శత్రు
వులు యెరూషలేమునకు ముట్టడివేయగా అది యూదా

[1] వేరొకభాషాంతరములో – కటాక్షము. [2] సమకూర్పుట అనియున్నది.

3 మీదికిని వచ్చును.। ఆ దినమందు నేను యెరూషలే
మును సమస్తమైన జనులకు బరువైన రాయిగా చేతును,
దానిని ఎత్తి మోయువారందరు మిక్కిలి గాయ పడు
దురు, భూజనులందరును దానికి విరోధులై కూడు
4 దురు.। ఇదే యెహోవా వాక్కు – ఆ దినమందు నేను
గుఱ్ఱములన్నిటికిని బెదరును, వాటిని ఎక్కువారికి వెఱ్ఱిని
పుట్టింతును, యూదావారిమీద నా దృష్టియుంచి జన
ముల గుఱ్ఱములన్నిటికిని అంధత్వము కలుగజేతును.।
5 అప్పుడు యెరూషలేములోని అధికారులు – యెరూష
లేము నివాసులు తమ దేవుడైన యెహోవాను నమ్ము
కొనుటవలన మాకు బలము కలుగుచున్నదని తమ
6 హృదయమందు చెప్పుకొందురు.। ఆ దినమున నేను
యూదా అధికారులను కట్టెల క్రింది నిప్పులుగాను
పనల క్రింది దివిటీగాను చేతును, వారు నలుదిక్కు
లనున్న జనములనందరిని దహించుదురు. యెరూషలే
మువారు ఇంకను తమ స్వస్థలమగు యెరూషలేములో
7 నివసించుదురు.। మరియు దావీదు ఇంటివారును
యెరూషలేము నివాసులును, తమకు కలిగిన ఘనతను
బట్టి యూదావారిమీద అతిశయపడకుండునట్లు
8 యెహోవా యూదావారిని మొదట రక్షించును.। ఆ
కాలమున యెహోవా యెరూషలేము నివాసులకు
సంరక్షకుడుగా నుండును; ఆ కాలమున వారిలో శక్తి
హీనులు దావీదువంటివారుగాను, దావీదు సంతతి
వారు దేవునివంటి వారుగాను జనుల దృష్టికి యెహోవా
9 దూతలవంటి వారుగాను ఉందురు.। ఆ కాలమున
యెరూషలేముమీదికి వచ్చు అన్యజనుల నందరిని
10 నేను నశింపజేయ పూనుకొనెదను.। దావీదు సంతతి
వారి మీదను యెరూషలేము నివాసులమీదను
కరుణ నొందించు ఆత్మను విజ్ఞాపన చేయు ఆత్మను
నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద[1]
దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని
విషయమై దుఃఖించునట్లు, తన జ్యేష్ఠ పుత్రుని
విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై
11 దుఃఖించుచు ప్రలాపింతురు.। మెగిద్దోను లోయలో
హదదిమ్మోనుదగ్గర జరిగిన ప్రలాపమువలెనే ఆ
దినమున యెరూషలేములో బహుగా ప్రలాపము
12 జరుగును.। దేశనివాసులందరు ఏ కుటుంబమునకు
ఆ కుటుంబముగా ప్రలాపింతురు, దావీదు కుటుంబి
కులు ప్రత్యేకముగాను, వారి భార్యలు ప్రత్యేకము
గాను, నాతాను కుటుంబికులు ప్రత్యేకముగాను, వారి
13 భార్యలు ప్రత్యేకముగాను,। లేవి కుటుంబికులు ప్రత్యే
కముగాను, వారి భార్యలు ప్రత్యేకముగాను, షిమీ
కుటుంబికులు ప్రత్యేకముగాను, వారి భార్యలు ప్రత్యేక
ముగాను,। మిగిలిన వారిలో ప్రతి కుటుంబపువారు 14
ప్రత్యేకముగాను, వారి భార్యలు ప్రత్యేకముగాను,
ప్రలాపింతురు.

## 13

ఆ దినమున పాపమును అపవిత్రతను పరిహ
రించుటకై దావీదు సంతతివారికొరకును, యెరూష
లేము నివాసులకొరకును ఊట యొకటి తియ్యబడును.।
ఇదే సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు – ఆ 2
దినమున విగ్రహముల పేళ్లు ఇకను జ్ఞాపకమురాకుండ
దేశములోనుండి నేను వాటిని కొట్టివేతును; మరియు
ప్రవక్తలను అపవిత్రాత్మను దేశములో లేకుండ
చేతును.। ఎవడైనను ఇక ప్రవచనము పలుక బూను 3
కొనినయెడల వానిని కన్న తలిదండ్రులు – నీవు
యెహోవా నామమున అబద్ధము పలుకుచున్నావే;
నీవికను బ్రదుకతగదని వానితో చెప్పుదురు; వాడు
ప్రవచనము పలుకగా వానిని కన్న తలిదండ్రులే వాని
పొడుచుదురు.। ఆ దినమున తాము పలికిన ప్రవచన 4
ములనుబట్టియు, తమకు కలిగిన దర్శనమునుబట్టియు
ప్రవక్తలు సిగ్గుపడి ఇకను మోసపుచ్చకూడదని గొంగళి
ధరించుట మానివేయుదురు.। వాడు – నేను ప్రవక్తను 5
కాను, బాల్యముననే నన్ను కొనిన యొకనియొద్ద
సేద్యపు పని చేయువాడనై యున్నాననును.। – నీ 6
చేతులకు గాయము లేమని వారడుగగా వాడు – ఇవి
నన్ను ప్రేమించినవారి యింట నేనుండగా నాకు కలిగిన
గాయములని చెప్పును.

ఖడ్గమా, నా గొఱ్ఱెల కాపరిమీదను నా సహకారి 7
మీదను పడుము; ఇదే సైన్యములకధిపతియగు
యెహోవా వాక్కు – గొఱ్ఱెలు చెదరిపోవునట్లు కాపరిని
హతము చేయుము, చిన్నవారిమీద నేను నా హస్తము
నుంచుదును; ఇదే యెహోవా వాక్కు.। దేశమంతట 8
జనులలో రెండు భాగములవారు తెగవేయబడి
చత్తురు, మూడవ భాగమువారు శేషింతురు.। ఆ 9
మూడవ భాగమును నేను అగ్నిలోనుండి వెండిని తీసి
శుద్ధపరచినట్లు శుద్ధపరతును. బంగారమును శోధించి
నట్లు వారిని శోధింతును; వారు నా నామమునుబట్టి
మొఱ్ఱపెట్టగా నేను వారి మొఱ్ఱను ఆలకింతును. వీరు
నా జనులని నేను చెప్పుదును, యెహోవా మా
దేవుడని వారు చెప్పుదురు.

## 14

ఇదిగో యెహోవా దినమువచ్చుచున్నది, అందు
మీయొద్ద దోచబడిన సొమ్ము పట్టణములోనే విభా
గింపబడును.। ఏలయనగా యెరూషలేము మీద 2
యుద్ధము చేయుటకు నేను అన్యజనులందరిని సమ
కూర్చబోవుచున్నాను; పట్టణము పట్టబడును, ఇండ్లు
కొల్ల పెట్టబడును, స్త్రీలు చెరుపబడుదురు, పట్టణ

[1] వాని.

ములో సగముమంది చెర పట్టబడి పోవుదురు; అయితే
శేషించువారు నిర్మూలము కాకుండ పట్టణములో నిలు
3 తురు.। అప్పుడు యెహోవా బయలుదేరి తాను యుద్ధ
కాలమున యుద్ధము చేయురీతిగా ఆ అన్యజనులతో
4 యుద్ధము చేయును.। ఆ దినమున యెరూషలేము
ఎదుట తూర్పుతట్టుననున్న ఒలీవ కొండమీద ఆయన
పాదములుంచగా ఒలీవకొండ తూర్పు తట్టునకును
పడమటి తట్టువకును నడిమికి విడిపోయి సగముకొండ
ఉత్తరపుతట్టునకును సగముకొండ దక్షిణపుతట్టునకును
జరుగును గనుక విశాలమైన లోయ యొకటి యేర్ప
5 డును.। కొండలమధ్య కనబడులోయ ఆజీలువరకు
సాగగా మీరు ఆ కొండలోయలోనికి పారిపోవుదురు.
యూదారాజైన ఉజ్జియా దినములలో కలిగిన భూకంప
మునకు మీరు భయపడి పారిపోయినట్లు మీరు పారి
పోవుదురు, అప్పుడు నీతోకూడ పరిశుద్ధులందరును
వచ్చెదరు. నా దేవుడైన యెహోవా ప్రత్యక్షమగును.।
6 యెహోవా, ఆ దినమున ప్రకాశమానమగునవి సంకు
7 చితములు కాగా వెలుగు లేకపోవును.। ఆ దినము
ప్రత్యేకమైనదిగా ఉండును, అది యెహోవాకు తెలియ
బడిన దినము ప్రత్యేకమైనదిగా ఉండును, అది యెహో
వాకు తెలియబడిన దినము, పగలు కాదు రాత్రికాదు;
8 అస్తమయకాలమున వెలుతురు కలుగును.। ఆ దిన
మున జీవజలములు యెరూషలేములోనుండి పారి
సగము తూర్పు సముద్రమునకును సగము పడమటి
సముద్రమునకును దిగును. వేసవికాలమందును చలి
9 కాలమందును ఆలాగుననే జరుగును.। యెహోవా
సర్వలోకమునకు రాజైయుండును, ఆ దినమున
యెహోవా ఒక్కడే అనియు, ఆయనకు పేరు ఒక్కటే
10 అనియు తెలియబడును.। యెరూషలేము బెన్యా
మీను గుమ్మమునుండి మూల గుమ్మమువరకును,
అనగా మొదటి గుమ్మపు కొనవరకును, హననేలు
గుమ్మమునుండి రాజు గానుగులవరకును వ్యాపిం
చును, మరియు గెబనుండి యెరూషలేము దక్షిణపు
తట్టుననున్న రిమ్మోనువరకు దేశమంతయు మైదాన
11 ముగా ఉండును.। పట్టణము ఎత్తుగా కనబడును,
జనులు అక్కడ నివసింతురు, శాపము ఇకను కలుగదు,
యెరూషలేము నివాసులు నిర్భయముగా నివసిం
12 తురు.। మరియు యెహోవా తెగుళ్లుపుట్టించి యెరూ
షలేముమీద యుద్ధము చేసిన జనములనందరిని ఈలా
గున మొత్తును; వారు నిలిచియున్న పాటుననే వారి
దేహములు కుళ్లిపోవును, వారి కన్నులు కను
తొఱ్ఱలలోఉండియే కుళ్లిపోవును వారి నాలుకలు నోళ్లలో
ఉండియే కుళ్లిపోవును.। ఆ దినమున యెహోవా 13
వారిలో గొప్ప కల్లోలము పుట్టింపగా వారందరు ఒకరి
కొకరు విరోధులై ఒకరిమీదనొకరు పడుదురు.।
యూదావారు యెరూషలేమునొద్ద యుద్ధము చేయు 14
దురు, బంగారును వెండియు వస్త్రములును చుట్టు
నున్న అన్యజనులందరి ఆస్తియంతయు విస్తారముగా
కూర్చబడును.। ఆలాగుననే గుఱ్ఱములమీదను కంచర 15
గాడిదలమీదను ఒంటెలమీదను గార్దభములమీదను
దండు పాళెములో ఉన్న పశువులన్నిటిమీదను
తెగుళ్లుపడును.। మరియు యెరూషలేముమీదికి 16
వచ్చిన అన్యజనులలో శేషించినవారందరును సైన్య
ములకు అధిపతియగు యెహోవాయను రాజునకు
మ్రొక్కుటకును పర్ణశాలపండుగ ఆచరించుటకును
ఏటేట వత్తురు.। లోకమందుండు కుటుంబములలో 17
సైన్యములకు అధిపతియగు యెహోవాయను
రాజునకు మ్రొక్కుటకై యెరూషలేమునకు రాని
వారందరిమీద వర్షము కురువకుండును.। ఐగుప్తీయుల 18
కుటుంబపువారు బయలుదేరకయు రాకయు
ఉండినయెడల వారికి వర్షము లేకపోవును, పర్ణశాల
పండుగ ఆచరించుటకైరాని అన్యజనులకు తాను
నియమించిన తెగులుతో యెహోవా వారిని మొత్తును.।
ఐగుప్తీయులకును, పర్ణశాలపండుగ ఆచరించుటకు రాని 19
అన్యజనులకందరికిని రాగల శిక్ష యిదే.। ఆ దినమున 20
గుఱ్ఱముల యొక్క కళ్లెములమీద – యెహోవాకు
ప్రతిష్ఠితము అను మాట వ్రాయబడును; యెహోవా
మందిరములోనున్న పాత్రలు బలిపీఠము ఎదుట
నున్న పళ్లెములవలె ప్రతిష్ఠితములుగా ఎంచబడును.।
యెరూషలేమునందును యూదాదేశమందును ఉన్న 21
పాత్రలన్నియు సైన్యములకు అధిపతియగు యెహో
వాకు ప్రతిష్ఠితములగును; బలిపశువులను వధించు
వారందరును వాటిలో కావలసిన వాటిని తీసికొని
వాటిలో వండుకొందురు. ఆ దినమున కనానీయుడు[1]
ఇకను సైన్యములకు అధిపతియగు యెహోవా మందిర
ములో ఉండడు.

[1] వర్తకుడు.